ఓటు హక్కును వినియోగించుకోవాలి

గూడూరు: పద్దెమిదేళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ లీలారాణి పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. డిప్యూటీ డీఈఓ శివప్రకాష్‌రెడ్డి, ఎంఈఓ వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆర్డీఓ కిరణ్‌కుమార్ పాల్గొని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లను ఆయన ఘనంగా సత్కరించారు.

ఓటు హక్కు కలిగి ఉండాలి..

ఓజిలి: ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో సచివాలయ సిబ్బంది నిర్వహించారు. గ్రామంలోని వృద్ధ ఓటర్లు భారతమ్మ, చంద్రశేఖర్‌రాజులను సన్మానించారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు మోహన్‌దాస్, మహిళా పోలీసు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం..

దక్కిలి: దక్కిలి, వీకేవై సముద్రం గ్రామాల్లో పలువురు ఓటర్లను సన్మానించారు. అనంతరం ర్యాలీ చేశారు. వీకేవై సముద్రంలో మానవహారం నిర్వహించారు. మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు. దక్కిలిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులకు ఓటు హక్కుపై ఎంపీడీఓ కరీముల్లా, ఎంఈఓ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. వీఆర్వో నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, రాఘవేంద్ర, రాజా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుమతి, సర్పంచ్ యాదవ్ పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటుహక్కు కలిగిఉండాలి

వెంకటగిరి: వెంకటగిరి ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కోటీశ్వరరావు సత్కరించారు. వైఎస్ విగ్రహ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఎంపీపీ తనూజారెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, సీడీపీఓ షంషేద్‌బేగం పాల్గొన్నాం.

తడలో..

తడ: తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్‌తోపాటు 18 ఏళ్లు నిండి తాజాగా ఓటు హక్కు నమోదు చేసుకున్న మరో ఓటరుని సన్మానించారు. తడకండ్రిగకు చెందిన సీనియర్ ఓటరు కృష్ణయ్య, కొత్త ఓటరు మోహనకృష్ణలను సన్మానించారు. అండగుండాల ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ సుజాత, హెచ్ఎం రఘురామయ్య పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రంలో తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీడీ సింగయ్య, ఎంఈఓ మస్తానయ్య పాల్గొన్నారు.

పెళ్లకూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామానికి చెందిన సీనియర్ ఓటరు పోలయ్యను సన్మానించారు. ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

సైదాపురం: గ్రామ సచివాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, వీఆర్వో హజరత్తయ్య, కార్యదర్శి వంశీ పాల్గొన్నారు.

ఓటు అందరి హక్కు

సూళ్లూరుపేట రూరల్: ఆర్టీసీ బస్టాండ్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో మహిళలు వేసిన ముగ్గులను ఆర్డీఓ చంద్రముని, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ ప్రమీలారాణి పాల్గొన్నారు.

నాయుడుపేటలో: స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో తహసీల్దార్ రాజేంద్ర, చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీపీలు ధనలక్ష్మి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మేనకూరు గ్రామ ఉన్నత పాఠశాలలో కట్టా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లను సత్కరించారు.

కోటలో..

కోట: విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. తహసీల్దార్ పద్మావతి, డీటీ మల్లికార్జున్,ఎంఈఓ వెంకటసునీల్ పాల్గొన్నారు.



సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్



నాయుడుపేటలో..



సూళ్లూరుపేటలో..



ఓజిలి: సీనియర్ ఓటర్లకు సన్మానం



దక్కిలిలో..



వెంకటగిరిలో..



తడలో..



దొరవారిసత్రంలో..



పెళ్లకూరులో..



సైదాపురంలో..



కోటలో..

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా!

● తిరుపతి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

రాపూరు: వెంకటగిరి నియోజకవర్గాన్ని శక్తివంచన లేకుండా అభివృద్ధి చేస్తానని తిరుపతి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక టీజీపీ అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సమయం, మౌలిక వసతులు లేకపోవడంతో గ్రీక్స్ పోటీలను రాపూరు నుంచి నెల్లూరుకు మార్చాన్నారు. తన సొంత ఖర్చుతో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను నెల్లూరుకు తరలిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పార్టీ శ్రేణులంతా ఒక్క తాటిపై పనిచేసి నాకిచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. కార్యాలయాలు తరలిపోతున్నాయనే బాధ ఈ ప్రాంతవాసులకు వద్దని, వీలైనంత త్వరగా ఉన్నతాధికారులతో మాట్లాడి తిరిగి తీసుకుని వస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, నేతలు దయాకర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

గూడూరు: ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి పీఏగా పనిచేస్తున్న ఒగ్గు విశ్వనాథ్(37) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన విషయం విదితమే. పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం

వెంకటగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, పర్యావరణ హానికర ప్లాస్టిక్‌ను నిషేధించేలా అన్నివిభాగాల అధికారులతో కలిసి కఠినంగా అమలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్లెక్సీ స్థానంలో క్లాత్ బ్యానర్లను వినియోగించుకోవచ్చునని తెలియజేశారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు

ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయండి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శీనయ్య

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడంతో పాటు వారిని భాగస్వామ్యం చేయాలని అధికారులకు జెడ్పీటీసీ మన్నెం శీనయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణుచిరంజీవి, ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, వైస్ ఎంపీపీ చెంగయ్య, తహసీల్దార్ స్వర్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభ

దక్కిలి: భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభ నిర్వహించామని డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. ఆల్తూరుపాడు గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఆల్తూరుపాడు, చీకిరేణిపల్లి, మహసముద్రం గ్రామాలకు సంబంధించి నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలేన్ మార్గంలో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం ఏమైనా భూసమస్యలు ఉంటే 27న శుక్రవారం గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామసభలో పరిష్కరించుకోవాలని చెప్పారు.

సమన్వయంతో ముందుకు సాగుదాం



నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న వెంకటగిరి రూరల్ మండల నేతలు

● నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ శ్రేణులందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకుసాగుదామని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గంలో వెంకటగిరి, రాపూరు, కలువాయి, దక్కిలి, బాలాయపల్లి, సైదాపురం మండలాల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఆయా మండలాల నాయకులు పూలమాలలు, శాలువాలతో నేదురుమల్లిని సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జిల్లాలో 7 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని, వెంకటగిరి నియోజకవర్గమే జిల్లాలో పార్టీకి అత్యధిక మెజారిటీ సాధించేలా నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్, నేతలు శంకరరెడ్డి, సురేష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు పులిప్రసాద్‌రెడ్డి, డి.లక్ష్మీనారాయణరెడ్డి, టీవీబీ ప్రసాద్, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దశరథరామిరెడ్డి, నాగయ్య, కె.శ్రీనివాసులురెడ్డి, కార్తీక్‌రెడ్డి, వి.రాజమోహన్‌నాయుడు, వేణునాయుడు, బాలాయపల్లి ఎంపీపీ జి భాస్కర్‌రెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి ఢిల్లీబాబు, బి రమేష్‌రెడ్డి, టి.గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ కోటీశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రాంకుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న దక్కిలి మండల నేతలు

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. బుధవారం పిడికిటిమాల, కలవకూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్ల కరోనా కష్టాలు, రాష్ట్ర విభజన, చంద్రబాబు మిగిల్చిన అప్పులతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన టీడీపీ నేతలకు కూడా పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని స్పష్టం చేశారు. చంద్రబాబు ఉనికిని కాపాడేందుకు లోకేష్ పాదయాత్ర, పవన్ బస్సు యాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతరం కలవకూరులో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కార్యాలయాన్నిడీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎంపీపీ పి. శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్, నేతలు సురేంద్రరెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, జయరామయ్య, చంద్రారెడ్డి, రఘునాయుడు, వినోద్‌రెడ్డి, చెంచురామయ్య, లక్ష్మీనారాయణ, చెంగయ్య, గురవయ్య ఆల్గొన్నారు.



కలవకూరులో లబ్ధిదారుకు బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

వాకాడు: పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని వాల్మేడు సచివాలయం పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కొండూరు సచివాలయం పరిధిలోని వాల్మేడు, అందలమాల, పామంజి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ ప్రదాత అన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ఈ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలన్నారు. నేతలు కొడవలూరు భక్తవత్సల్ రెడ్డి, పెళ్లూరు కోటేశ్వరరెడ్డి, సర్పంచ్ రౌతు శంకరమ్మ, భూదేవమ్మ, రౌతు నాగరాజు, భాస్కర్, ఎంపీడీఓ గోపినాథ్ పాల్గొన్నారు.



సంక్షేమ బుక్‌లెట్‌ను లబ్ధిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

మహిళలకు ముగ్గుల పోటీలు



పోటా పోటీగా ముగ్గులు వేస్తున్న మహిళలు

నాయుడుపేటటౌన్: నాయుడుపేట రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఆకుతోట వీధిలోని కార్యాలయం సమీపంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు నేడు గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. సంఘ నాయకులు మునాగాల కృష్ణారావు పర్యవేక్షించారు.

అక్రమ నిర్మాణ ఫిర్యాదుపై తనిఖీ

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బజారు వీధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడు అంతస్తుల్లో ఓ దుకాణం నిర్మించారని, ఇది అక్రమ నిర్మాణం అంటూ వచ్చిన ఫిర్యాదుపై అనంతపురం టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ దేవికుమారి బుధవారం పరిశీలించారు. ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావుతో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. అనంతరం ఫిర్యాదు చేసిన పట్టణానికి చెందిన వ్యక్తి సమక్షంలోనే స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారిణి నాగవల్లి, ప్లానింగ్ కార్యదర్శులతో బజారు వీధిలో ఉన్న దుకాణాన్ని రీజనల్ డైరెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపిస్తామని వారి ఉత్తర్వుల మేరకు చర్యలు చేపడతామని తెలిపారు.

పాఠశాల తనిఖీ

దక్కిలి: ఆముదూరు పంచాయతీలోని శివగిరి ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. హెచ్ఎం వై.కవిత పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

వెంకటగిరి: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని ఎంపీడీఓ కేవీ కోటీశ్వరరావు తెలిపారు. ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమసానిగుంట ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా 200 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ట్రస్టు చైర్మన్ శివకుమార్, కార్యదర్శి ఏ. ప్రతాప్, వైస్ చైర్మన్ కోటీశ్వరరావు, ట్రెజరర్ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఉద్యోగుల నిరసన

గూడూరు: తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్‌బీఐ ఉద్యోగులు భోజన విరామ సమయంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక వివేకానంద రోడ్డులోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట ఎస్‌బీఐ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఎస్‌బీఐ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ సుధీర్, స్థానిక బ్రాంచ్ సెక్రటరీ నంద, దామోదర్, సుకుమార్, ప్రసాద్, ఫణీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలను వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నుంచి మున్సిపల్ కార్మికులతో పట్టణంలోని ప్లాస్టిక్ ఫ్లెక్సీలన్నింటిని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం నుంచి తయారు చేయరాదని ప్రింటింగ్ ప్రెస్ వారిని సైతం ఆదేశించినట్లు చెప్పారు.

బాలికా చట్టంపై అవగాహన

తడ: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులకు తడ ఎస్ఐ జేపీ శ్రీనివాసరెడ్డి బుధవారం బాలికా చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ బాలికల రక్షణకు ఉన్న చట్టాలు, వాటి వినియోగించే విధానాల గురించి వివరించారు.

తపాలా ఉద్యోగుల నిరసన

గూడూరు: ఆచరణకు సాధ్యంకాని లక్ష్యాలను ఇస్తూ, వాటిని పూర్తిచేయాలని ఒత్తిడి చేయడం దారుణమని పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డివిజన్ నాయకులు కామ్రేడ్ ఆర్ గోవింద్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద బుధవారం తపాలా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.

అటకానితిప్పలో చోరీ

సూళ్లూరుపేట రూరల్: అటకానితిప్ప గ్రామంలో బుధవారం చోరీ ఘటన చోటుచేసుకుంది. అటకానితిప్పలో తంగా గోపి ఉంటున్నాడు. ఇతని సొంత దుకాణం ఇంటికి కొంతదూరంలో ఉంది. గోపి భార్య దుకాణం నుంచి ఇంటికి వెళుతుండగా గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు ఇంట్లో నుంచి వెళుతూ కనిపించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా 10 సవర్ల బంగారు నగలు, రూ.5 వేల నగదు చోరీ జరిగినట్లు గుర్తించారు. శ్రీహరికోట ఎస్ఐ మనోజ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.